

కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరసామి ఆలయంలో..



చీర్యాలలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో భక్తులు..

కీసరలో వైభవంగా పంచామృతాభిషేకం

కీసర: కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కార్తీక శుద్ధ నవమిన పంచామృతాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిత్యపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం, కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో..

చీర్యాలలోని లక్ష్మీనర్సింహాస్వామిని భక్తులు పె్ద సంఖ్యలోదర్శించుకున్నారు. దీపాలు వెలిగించి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరసామి ఆలయంలో..

బీఆర్ఎస్ నాయకుల మాటలు తగవు



మాట్లాడుతున్న సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పోచారం: ప్రోటోకాల్ పాటించకుండా అన్నోజిగూడలో రోడ్డు పనులు ప్రారంభించారంటూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అన్నోజిగూడలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రోటోకాల్‌ను ఏ మాత్రం పాటించిందని ప్రశ్నించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు వారే మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం మేడ్చల్ నియోజకవర్గానికి రూ. 10 కోట్ల నిధులు ప్రత్యేకంగా మంజూరు చేసిందని ఇందులో రూ. 30 లక్షలు పోచారం మున్సిపాలిటీకి కేటాయించిందని పేర్కొన్నారు. ఆ నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు భూమిపూజ చేయడం తప్పేంటన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వీ ప్రవీణ్, శ్రీనివాస్, మల్లికార్జునరెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్‌గౌడ్, ఎర్ర రాజు, సుధాకర్ నాయక్, మహ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాక్‌ఉడ్స్‌లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

కీసర: నాగారంలోని రాక్‌ఉడ్స్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకున్నది. ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ రామానాయుడు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నమూనాలను తిలకించి, విద్యార్థుల ప్రతిభాపాటవాలను, సృజనాత్మకతను అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు కనువిందు చేసేలా నమూనాలు తయారు చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో స్కూల్ సీఈఓ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ పద్మ అయ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో ఉంచిన నమూనాలు

ఎంఆర్ఈఎం కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



పట్టాలు పొందిన ఆనందంలో విద్యార్థులు

మేడ్చల్: కిష్టాపూర్ ఎంఆర్ఈఎం కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి పట్టభద్రులైన బీటెక్, ఎంబీఏ విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథస్సును సమాజ కోసం వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన సత్యనారాయణ, కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుబ్బరత్నం, డైరెక్టర్లు రాఘవేంద్రరెడ్డి, భరతసింహారెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేయించుకుంటున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ తరుచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు జన్మదినం సందర్భంగా ఆదివారం బోడుప్పల్‌లో నిర్వహించిన రక్తదానం, ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీల్లో తరుచుగా ఉచితవైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతిఏటా రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ కింద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు నక్క ప్రభాకర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, చీరాల నర్సింహ్మా, రాసాల వెంకటేష్‌యాదవ్, నేతలు దానగల్ల యాదగిరి, బొమ్మక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుషాయిగూడ: ఈసీఐఎల్‌లోని లైఫ్‌లైన్ తులసీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం కీసరగుట్టలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత వైద్యసేవలు, సలహాలు అందజేయడంతో పాటు మందులు పంపిణీ చేశారు. సామాజిక భావనతోనే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆసుపత్రి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీఅంబులెన్స్ నిర్వాహకుడు సునీల్‌వర్మ, డాక్టర్ మదన్‌కుమార్, సుష్మ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో అంతర్గత ప్రధాన రహదారిపై జలమండలి అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పైపులైన్ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి వదిలేశారని, దీంతో ఈ రోడ్డు ద్వారా వెళ్లే వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈనెల 8న సాక్షిలో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. తవ్వి వదిలేసిన ప్రాంతంలో కొత్తగా రోడ్డు వేశారు.

సమగ్ర సర్వేపై ఆరా

కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ సరోజ ఆదివారం కాప్రా సర్కిల్‌లో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించి, సర్వేపై ఆరా తీశారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఏఎంసీ ఆనంద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఉప్పల్: ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల డిసెంబర్ 13న స్వర్ణోత్సవాలు జరుపుకుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ అరుణ్‌ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్య, ఇంజినీరింగ్, వైద్యం, ఆర్మీ పరిపాలన, క్రీడలు సినిమా, రాజకీయ రంగాలతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి రంగాల్లో తమ విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. కళాశాల 50 వసంతాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. మాజీ ప్రిన్సిపాల్ జాన్ కల్లరకల్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం

ఉస్మానియా యూనివర్సిటీ: కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై విద్యార్థి సంఘం నాయకులు ఆదివారం మండిపడ్డారు.తెలంగాణ విద్యా కమిషన్‌లో నక్సలైట్ భావజాలం గల వ్యక్తులు ఉన్నారని అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అవగాహన రాహిత్యమని పీడీఎస్‌యూ (విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ పేర్కొన్నారు. విద్యా కమిషన్‌పై అర్థరహిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ కేంద్రమంత్రి పదవికి అనర్హుడని ఓయూ విద్యార్థి నేత వలిగొండ నరసింహ ధ్వజమెత్తారు. విద్యా కమిషన్‌కు చైర్మన్‌గా,ఇతర అధికారులు సీఎం రేవంత్‌రెడ్డి ఐఏఎస్ అధికారి,వర్సిటీల ప్రొఫెసర్లు, పీహెచ్‌డీ డాక్టరేట్లు చేసిన వ్యక్తులను నియమిస్తే వారు నక్సలైట్ భావజాలం అని బండి సంజయ్ పేర్కొనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని అండాల్‌నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బీఆర్ఎస్ సీనియర్ నేతలు ప్రారంభించారు. ఆదివారం గద్వాల్ వంశీముదిరాజ్, చందాబాగ్ అధ్యక్షులు దుర్గేష్ జంగయ్య, ఆండాల్‌నగర్ కాలనీవాసులు సాయికిషోర్, నాగరాజ్‌గౌడ్, రాజేష్, ప్రదీప్‌లు పర్యవేక్షించారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

కీసర: టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సీఐ వెంకటయ్య తెలిపిన ప్రకారం.. కాప్రా మండల వాసి నల్ల పెంటయ్య (50) ఆదివారం ఉదయం 11:30 గంటల సమయంలో స్కూటీపై సిద్దిపేట్ జిల్లా మర్కుక్ మండలంలోని తన సొంత ఊరు వరదరాజ్‌పూర్‌కు వెళ్తున్నాడు. కీసరలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గరకు రాగానే వెనక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పల్ లారీ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ కదారి రాజు టిప్పర్‌ను అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ సాధికారతకు అంబేడ్కర్ కృషి



ఘట్‌కేసర్: దేశంలో మహిళ సాధికారత, హక్కుల కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని రంగారెడ్డి కోర్టు న్యాయవాది సంధ్య అన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని సబ్బండ వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ ఎంతో పాటుపడ్డారని, అంతటి మహోన్నత వ్యక్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన రచనలు చదివి జ్ఞానవంతులు కావాలని, దీంతో రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాసు, నర్సింగ్‌రావు, రాందాసు, బాలయ్య, రహమాన్, శ్రీనివాస్, సత్యం, రాజేశ్, మల్లేశ్, జగదీశ్, శ్రీరామ్, నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం



క్రీడల ప్రారంభోత్సవంలో ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్‌రూరల్: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నైబర్‌హుడ్ గేటెడ్ కమ్యూనిటీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో వార్షికోత్సవ క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, వ్యాయమంతో ఒత్తిడిని దూరం చేసుకోవడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కాలనీవాసుల ఆరోగ్యం కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీమన్నారు. క్రీడా స్ఫూర్తి నింపేందుకే నైబర్‌హుడ్‌లో పదేళ్లుగా రైమ్ అండ్ రిథమ్ పేరుతో కమ్యూనిటీలోని అన్ని వయస్సుల వారికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, కోఆర్డినేటర్ ఓరుగంటి వెంకటేశ్ యాదవ్, కమ్యూనిటీ సభ్యులు మహేశ్, రాజు, సందీప్, అభిషేక్, హేమశంకర్, పాపారావు, దీప్తి, సురేశ్, జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కుషాయిగూడ: కుషాయిగూడ బస్టాండ్ వద్ద నిర్మించ తలపెట్టిన హనుమాన్ భారీ విగ్రహ ఏర్పాటులో భాగంగా ఆదివారం భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, రవీందర్‌గౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కాసుల సురేందర్‌గౌడ్, చక్రపాణిగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌ముదిరాజ్, సీతారాంరెడ్డి, చల్లా ప్రభాకర్, గణేష్ ముదిరాజ్, ఆనంద్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నష్టం లేకుండా చర్యలు



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: వాజుపేయినగర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రజలకు నష్టం లేకుండా ఆర్‌యూబీ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వాజుపేయినగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఆర్‌యూబీ త్వరితగతిన నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే వాజుపేయినగర్, గౌతంనగర్, సఫిల్‌గూడ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీల నిర్మాణం అవసరం ఉందన్నారు. గౌతంనగర్, సఫిల్‌గూడ లెవెల్ క్రాసింగ్‌ల వద్ద గేట్ పడినప్పుడు ప్రత్యామ్నాయ రోడ్లు ఉన్నాయని, వాజుపేయినగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆ పరిస్థితి లేదన్నారు. మల్కాజిగిరి నుంచి నేరెడ్‌మెట్ వైపు వాజుపేయినగర్ వద్ద రైల్వేగేట్ పడితే గంటల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. సాంకేతిక నిపుణులు, పలు విభాగాలలోని ఇంజినీరింగ్ నిపుణులతో చర్చించి తుది డ్రాయింగ్ రూపొందించామన్నారు. త్వరలోనే ఆర్‌యూబీ పనులు ప్రారంభమవుతాయని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

క్రైస్తవుల అభ్యున్నతికి కృషి

గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న క్రిస్టియన్ చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో హిల్ చర్చిలో ఆదివారం హార్వెస్ట్ ఫెస్టివెల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్పొరేటర్ సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. క్రైస్తవుల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తామన్నారు. చర్చి నిర్వాహకులు పాస్టర్ బక్క ఏలియా, రత్నం, సునీల్, ప్రదీప్, మత్తయ్య, కిరణ్ కుమార్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బండమాదారం సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 11న (నేడు) కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాంబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాక్‌సాండ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, నూతన్‌కల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చందుపట్లగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలో..

ఘట్‌కేసర్: అంకుసాపూర్ 33/11కేవీ సబ్‌స్టేషన్ చందుపట్లగూడ 11కేవీ ఫీడర్ పరిధిలో సోమవారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందని ఘట్‌కేసర్ ఏఈ బలరాం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాధామాధవ ఫంక్షన్ హాల్, చందుపట్లగూడ, మర్పల్లిగూడ, ఎదులాబాద్, కొత్తగూడ, పోతరాజ్‌గూడ, మెగా ఇంజినీరింగ్ కళాశాల, శ్రీరాం ఫౌల్టరీ, మదర్‌థెరిస్సా కళాశాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో భరోసా



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్: సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా కలిగిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన వరలక్ష్మికి మంజూరైన రూ.22 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును తన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యుడికి అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐలో ఉద్యోగావకాశాలు

మేడ్చల్: హైదరాబాద్ జిల్లాలో పనిచేసేందుకు ఈఎంఆర్ఐ ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని ఆ సంస్థ జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 108 వాహనంలో పైలెట్ (డ్రైవర్) ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) భర్తీకి ఈనెల 26 న నగరంలోని కింగ్‌కోఠి ఆసుపత్రి ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పైలెట్ పోస్టు కోసం 23 ఏళ్ల వయస్సు ఉండి బ్యాడ్జితో కూడిన లైసెన్సు కలిగి ఉండాలని, పదో తరగతి పాస్ అయిన వారు, ఈఎంటీ కోసం బీఎస్సీ నర్సింగ్, తదితర కోర్సులు చదివిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు 915428865, 9000001674 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

బీజేపీలో పలువురి చేరిక



ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో చేరిన నాయకులు

కీసర: నాగారం మున్సిపాలిటీలోని నేతాజీనగర్‌కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరగా ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కాప్రా: యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా సైనిక్‌పురి స్పోర్ట్స్ హబ్‌లో పీఏ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడారంగంలో మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటున్నాయన్నారు. గెలిచిన టీమ్‌కు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. గెలుపొందిన టీమ్‌కు రూ.15వేలు, రన్నరప్‌కు రూ. 8వేలు అందిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఉత్తమ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్లను ఎంపికచేసి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు బైరి నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ నూతన కమిటీ

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్ఎఫ్ఐ ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా మనోజ్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ఈశ్వర్, ముత్తయ్, జాయింట్ సెక్రెటరీలుగా రాకేష్, సాయిభర్గవ్ రెడ్డి, రోహిత్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి నియమించిన్నట్లు ఓయూ అధ్యక్షుడు రవినాయక్ తెలిపారు.

వర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని వివిధ వర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ 121 తరగతి గదిలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నత విద్యా మండలి అధికారులకు, వైస్ చాన్స్‌లర్లకు 8 ప్రతిపాదనలు చేశారు. వర్సిటీలో ఖాళీల భర్తీ, ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ విడుదల, వర్సిటీల్లో విద్యార్థి సంఘం ఎన్నికలు, నూతన విద్య విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని తదితర అంశాలను ప్రతిపాదించిన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఓయూ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, నగర అధ్యక్షులు చైతన్యయాదవ్ పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య గురువు రోహిణి కందాల శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. జయ గణేశా, గణనాథ, నోటు స్వరం, అన్నమాచార్య కీర్తన, తాండవ నృత్యకారి తదితర అంశాలను తనూజ, లాస్య చేతన, శ్రీలక్ష్మిత, కృతిక, రిధిమా, అవని తదితరులు ప్రదర్శించి మెప్పించారు.